జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 24 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 6



## ఇందిరమ్మ ఇల్లు త్వరితగా పూర్తి చేసుకోండి.

- పాయం వెంకటేశ్వర్లు.



**గుండాల ఫిబ్రవరి 23. ప్రజా జ్యోతి:** ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇద్దరమ్మాయిలను త్వరితగా పూర్తి చేసుకోవాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు సోమ వారం గుండాల మండలంలో పర్యటించిన అనంతరం గుండాల రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమం ఆయన పాల్గొని ప్రసంగించారు కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 2 లో...




## పదో తరగతి పబ్లిక్ పరీక్షలు...
# పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**పాల్వంచ ,ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి:** మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో పబ్లిక్ పరీక్షల నిర్వహణకు నియమించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లు, సి–సెంటర్ కస్టోడియన్లు, మండల విద్యాశాఖాధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలకు 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించి నట్లు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అత్యంత కీలక అంశం కావడంతో పరీక్షల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లు , సెంటర్ సూపరింటెండెంట్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. మండల విద్యాశాఖాధికారులు , రెవెన్యూ డివిజనల్ అధికారులు తమ పరిధిలోని పరీక్షా తప్పకుండా పర్యవేక్షించి నివేదికలు సమర్పించాలని సూచించారు.గతంలో చోటుచేసుకున్న సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు

మిగతా 2 లో...



# ఘనవిజయం అందించారు

- సంక్షేమం అభివృద్ధి విషయంలో ప్రజలకు అండగా ఉండండి... రెవెన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి
- ఎమ్మెల్యే జారేతో కలిసి మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ రమేష్

**అశ్వారావుపేట, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి :** అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు మంచి విజయం అందించారని, అభివృద్ధి సంక్షేమ విషయంలో వారికి అండగా ఉండి ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అందించేలా చూడాలని రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ రమేష్ కు సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన

మిగతా 2 లో...

## గ్రంధాలయ అభివృద్ధికి కృషి చేస్తా ...

- గ్రంధాలయానికి నిధులు కేటాయిస్తా. చైర్మన్ వీర బాబు
- విద్యార్థులకు అన్ని పుస్తకాలు అందుబాటులో ఉంటాయి. చింతలపూడి శ్రావణి
- పుస్తకం ఒక జీవితాన్ని మారిస్తే, గ్రంథాలయం ఒక తరాన్ని ప్రభావితం చేస్తుంది. చింతలపూడి సాయి
- గ్రామస్తులు అందరి అభిప్రాయం టాయిలెట్స్ , మౌలిక వసతులు కల్పించాలి

**ప్రజాజ్యోతి వార్తకి స్పందన**



**సుజాత నగర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి :** కొత్తగూడెం కార్పొరేషన్ లో గల సుజాతనగర్ లో గ్రంథాలయం గురించి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 22 న వార్త రాయడం జరిగింది. వార్త రాసిన వెంటనే

మిగతా 2 లో...


గ్రంథాలయం ఇప్పుడైనా బాగుంటుందా?

## బొగ్గు రవాణా తగ్గడానికి బాధ్యులెవరు..!

- గణనీయంగా పడిపోయిన బొగ్గు లోడింగ్
- కె ఓ సి పి ఓ నిర్వాకమే ఇందుకు కారణమా..?



**టేకులపల్లి,ఫిబ్రవరి23,ప్రజాజ్యోతి:** కోయగూడెం ఓసి లో గత ఏడెనిమిది నెలలుగా బొగ్గు రవాణా గణనీయంగా తగ్గింది.బొగ్గు ఉత్పత్తి చేయడం ఎంత ముఖ్యమో అదే స్థాయిలో బొగ్గు రవాణా కూడా వినియోగదారులకు సకాలంలో అందజేయడం కూడా అంతే ముఖ్యం అని కార్మిక వర్గాలు ఆరోపిస్తున్నారు.కానీ బొగ్గు రవాణా పై దృష్టి సారించాల్సిన కోయగూడెం ఉప రితలగని ప్రాజెక్టు అధికారి ఆ దిశగా ఆలోచించక పోవడమే ఆశ్చర్యానికి గురిచేస్తుందని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. లారీలకు లోడింగ్ లేకుండా యాడ్లో ఖాళీగా పెట్టుకుని ఉన్న ఈ పరిస్థితికి కారణం ఓకే ఓకే అధికారం నిర్లక్ష్యమా..! గణనీయంగా పడిపోయిన బొగ్గు రవాణా..కోయగూడెం ఓసి నుంచి గతంలో ప్రతిరోజు వివిధ పరిశ్రమలకు 15 నుంచి18 వేల టన్నుల బొగ్గు రవాణా అయ్యేది.కానీ ఏడు ఎనిమిది నెలలుగా చాలా కష్టంగా సింగరేణి పది వేల టన్నులు కూడా రవాణా జరగడం లేదు.నవభారత్ కు ప్రతిరోజు 6000 టన్నుల బొగ్గు పంపించాల్సి ఉండగా కేవలం 2500 నుంచి 3000 టన్నులు

మిగతా 2 లో...

## పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



(మొదటి పేజీ తరువాయి...)

తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశ్నపత్రాల భద్రత, రవాణా, భద్రపరిచే విధానం, సమయపాలన వంటి అంశాల్లో ఎటువంటి లోపం ఉండకూడదని , పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 బి ని అమలు చేయడంతో పాటు, పోలీస్ శాఖ ద్వారా పర్యవేక్షణను బలోపేతం చేయాలని అన్నారు . కాపీచేసే చర్యలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు పరిశీలక బృందాలను నియమించాలని ఆదేశించారు.విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అనుకూల పరిస్థితులు కల్పించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, సరిపడ ఫర్నిచర్, పరిశుభ్రమైన మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు రైటర్ సౌకర్యం, ర్యాంపులు తదితర అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.అన్ని పరీక్షా విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది విధిగా తమ ఐడీ కార్డులను ధరించాలని . ఐడీ కార్డు లేకుండా ఎవరినీ పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించరాదని ఆదేశించారు .చీఫ్ సూపరింటెండెంట్లు ప్రభుత్వ నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ పరీక్షల నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలో మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధించబడినవని, నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, పరీక్షల సహాయ కమిషనర్ మాధవరావు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు త్వరితగా పూర్తి చేసుకోండి.





(మొదటి పేజీ తరువాయి...)

రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు మండలంలో సంక్షేమంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో 54 మంది కి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఖాసీం మండల అభివృద్ధి అధికారి బాలరాజు మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రంధాలయ అభివృద్ధికి కృషి చేస్తా ...

(మొదటి పేజీ తరువాయి...)

గ్రంధాలయ చైర్మన్ వీరబాబు తో పాటు 21 డివిజన్ చింతలపూడి శ్రావణి గ్రామస్తులు అందరూ గ్రంధాలయం దగ్గరకు వచ్చి అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళ్తే సుజాత నగర్ లో 1981 సంవత్సరంలో ఈ యొక్క గ్రంధాలయం స్థాపించడం జరిగింది. మొదట ఏర్పాటు చేసినప్పుడు పెంకులుగా ఉండి తర్వాత సుజాతనగర్ నియోజకవర్గం అయినాక చిన్న చిన్న మరమత్తులు చేసి కాసాని ఐలయ్య నేతృత్వంలో గ్రంధాలయం కు స్లాబ్ ఏర్పాటు చేశారు. అప్పటినుండి గ్రంధాలయం మంచిగా ఉండి ప్రజలు అప్పట్లో గ్రంధాలయం కి వచ్చి చదువుకున్నారని గ్రామస్తులు వెల్లడించారు. తర్వాత గ్రంధాలయాన్ని పట్టించుకోకపోవడంతో కొత్తగూడెం కు వెళ్లి గ్రంథాలయంలో చదువుకోవడం జరుగుతుంది. ఈ విషయాన్ని గమనించిన గ్రంధాలయ చైర్మన్ వీరబాబు మాట్లాడుతూ సుజాత నగర్ గ్రంధాలయాన్ని అభివృద్ధి చేస్తా, మౌలిక వసతులు కల్పిస్తా, గ్రంధాలయం కి మరమ్మత్తులు చేపించి ఎదురుగా గ్రంధాలయ బోర్డు ఏర్పాటు చేస్తాను. అలాగే అన్ని పుస్తకాలు మరియు టాయిలెట్స్ మన గ్రంధాలయంలో కూడా ఏర్పాటు చేస్తానని చెప్పారు. మండే వీర హనుమంతరావు మాట్లాడుతూ ఈ యొక్క గ్రంధాలయం కి నాకు చాలా అనుబంధం ఉంది. గతంలో ఈ గ్రంధాలయం గురించి నేను కాసాని ఐలయ్య చాలా కష్టపడ్డాము ఇప్పుడు ఈ గ్రంధాలయం ఎవరికి ఉపయోగపడట్లేదు అని తెలిసి ఈరోజు అత్యవసర సమావేశంలో అందరికి ఉపయోగపడేలా గ్రంధాలయం మరమ్మత్తులు చేపించి, టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేస్తామని, గ్రంధాలయాన్ని ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు మళ్ళీ తిరిగి సాయంత్రం మూడు గంటల నుండి 6 గంటలకు అందరూ ఉపయోగించుకోవాలని, మండలం నుండి ఎంతోమంది విద్యార్థులు కొత్తగూడెం వెళ్లకుండా ఇప్పుడు ఏర్పాటు చేస్తున్నాము కనుక మన మండలకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. చింతలపూడి శ్రావణి మాట్లాడుతూ పుస్తకం ఒక జీవితాన్ని మారిస్తే, గ్రంధాలయం ఒక తరాన్ని ప్రభావితం చేస్తుంది గ్రంధాలయం కి ఎటువంటి పుస్తకాలు కావాలన్నా గ్రంధాలయం అధికారులు కానీ, మమ్మల్ని గాని అడగవచ్చు మేము ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటాము. గ్రంధాలయం త్వరలోనే అభివృద్ధి చేస్తాం. ప్రతి విద్యార్థి, రిటైర్డ్ ఉద్యోగులు అందరూ గ్రంధాలయం ని ఉపయోగించి తన మేధస్సును పెంచుకోవాలని అలానే భవిష్యత్ తరాల వాళ్లకు ఈ యొక్క గ్రంధాలయం ఉపయోగపడాలని, మంచి పేరు తేవాలని చెప్పారు. తర్వాత 21 డివిజన్ చింతలపూడి శ్రావణి ఇంకా ఎన్నో మంచి పనులు చేయాలని ఉన్నత పదవులు చేపట్టాలని గ్రంధాలయ చైర్మన్ వీరబాబు అన్నారు. ఈ అత్యవసర సమావేశం ముగిసిన తర్వాత గ్రంధాలయ చైర్మన్ ని చింతలపూడి శ్రావణి మరియు చింతలపూడి సాయి సన్మానించారు. తర్వాత చింతలపూడి శ్రావణి ని గ్రంధాలయ చైర్మన్ సన్మానించారు. ఈ గ్రంధాలయ వార్త రాసిన ప్రజా జ్యోతి విలేకరులైన చల్లగుండ నరేష్ కుమార్ ని అభినందించారు. ఈరోజు నరేష్ విద్యార్థులకు అవసరమైన గ్రంధాలయం గురించి రాయడం వలన మనకి తెలిసింది.సుజాతనగర్ లో మళ్ళీ గ్రంధాలయం అన్ని రకాల వసులతో ఏర్పాటు చేసే విధంగా ఒక ముందు అడుగు వేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర్ల రమేష్, కామేశ్వరరావు,చింతలపూడి కృష్ణ, బత్తుల రమేష్, సత్తార్ ,రామరాజు,నరసింహారావు, కట్టా భాను, డాక్టర్ అప్పారావు, వరప్రసాద్ చల్లగుండ్ల నరేష్ ఉబ్బన పల్లి కాశయ్య పాల్గొన్నారు. చింతలపూడి శ్రావణి ఇంకా ఎన్నో మంచి పనులు చేయాలని ఉన్నత పదవులు చేపట్టాలని గ్రంధాలయ చైర్మన్ వీరబాబు అన్నారు. ఈ అత్యవసర సమావేశం ముగిసిన తర్వాత గ్రంధాలయ చైర్మన్ ని చింతలపూడి శ్రావణి మరియు చింతలపూడి సాయి సన్మానించారు. తర్వాత చింతలపూడి శ్రావణి గ్రంధాలయ చైర్మన్ సన్మానించారు. ఈ న్యూస్ రాసిన ప్రజా జ్యోతి విలేకరులైన చల్లగుండ నరేష్ కుమార్ ని అభినందించారు. ఈరోజు నరేష్ విద్యార్థులకు అవసరమైన గ్రంధాలయం గురించి రాయడం వలన మనకి సుజాతనగర్ లో మళ్ళీ గ్రంధాలయం పున ప్రారంభించి అన్ని రకాల వసులతో ఏర్పాటు చేసే విధంగా ఒక ముందు అడుగు వేశారు. ఈ కార్యక్రమంలో వీర్ల రమేష్, కామేశ్వరరావు,చింతలపూడి కృష్ణ, బత్తుల రమేష్, సత్తార్ ,రామరాజు,నరసింహారావు, కట్టా భాను, డాక్టర్ అప్పారావు, వరప్రసాద్ చల్లగుండ్ల నరేష్ ఉబ్బన పల్లి కాశయ్య పాల్గొన్నారు.

## ఘనవిజయం అందించారు

(మొదటి పేజీ తరువాయి...)



అనంతరం సోమవారం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి పొంగులేటి మున్సిపల్ ఎన్నికలలో ఘన విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు అద్భుత విజయం అందించాలని వారికి అవసరమైన సంక్షేమ అభివృద్ధి విషయంలో మీకు అండగా ఉంటానన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాలలో ముందు ఉంచేందుకు కృషి చేయాలన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యం

- 6వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్



**ఇల్లందు, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ స్పష్టం చేశారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో విస్తృతంగా పర్యటించారు. వార్డులో నెలకొన్న సమస్యలను కౌన్సిలర్ రాధ కమల్ కోరి చైర్పర్సన్ దృష్టికి తీసుకువెళ్లారు. వార్డులోని ప్రతి గల్లీకి తిరుగుతూ అక్కడి సమస్యల గురించి కౌన్సిలర్ తో చర్చించారు. వార్డులలో శానిటేషన్, డ్రైనేజీ, వీధిలైట్లు, మంచి నీటి సమస్య, పైప్ లైన్ లీకేజ్ వంటి సమస్యలు ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతులను వార్డు కౌన్సిలర్ రాధ కమల్ కోరి దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, నాయకులు కమల్ కుమార్ కోరి, ఎనగంటి చిన్న శ్రీను, అవుదుర్తి సాయి, కొండపల్లి సంపత్, దళిత రత్న మేకల శ్యామ్, శానిటరీ ముఖర్ధమ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు రవాణా తగ్గడానికి బాధ్యులెవరు..!

(మొదటి పేజీ తరువాయి...)



మాత్రమే రవాణా చేస్తున్నారు అని కార్మిక వర్గాల ఆరోపిస్తున్నారు. ఇక ఆర్సిహెచ్పి కి ప్రతిరోజు 8 వేల టన్నుల బొగ్గు రవాణా చేయాల్సి ఉండగా మూడు నుంచి నాలుగు వేల టన్నులు మాత్రమే రవాణా చేస్తున్నారు. కారణం ఏమిటో..?

బొగ్గు ఉత్పత్తి అయిన అనంతరం వివిధ పరిశ్రమలకు రవాణా చేయాల్సి ఉంటుంది. బొగ్గును టిప్పర్లు, బాడీ లారీ లకు బొగ్గు లోడ్ చేసేందుకు గతంలో టెరెక్సులు ఉండేవి.కానీ ప్రస్తుతం ఈ టేరెక్స్ లేమి బాడి లారీలకు బొగ్గులోడు చేసేందుకు గతంలో టేరెక్స్ లు ఉండేవి. ఈ టేరెక్స్ లు ద్వారా టిప్పర్లకు, బాడీ లారీలకు బొగ్గును లోడ్ చేసేవారు.కానీ ప్రస్తుతం కేఓసీలో టెరెక్సులు గత ఏడు ఎనిమిది నెలలుగా లేవు. కె ఓ సి పి ఓ టేరెక్స్ల నిర్వహణపై దృష్టి సారించకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తింది. టెరెక్స్ లేకపోవడంతో కోల్ ట్రాన్స్పోర్టర్లు సొంత టేరేక్స్ ను పెట్టించి బొగ్గును లోడ్ చేసుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. దీంతో తమపై అదనపు భారం పడుతుందని వారు అంటున్నారు.

**అధ్వానంగా టిప్పర్ ఓనర్ల పరిస్థితి...**

కే ఓ సిను నమ్ముకుని టిప్పర్ లు కొనుగోలు చేసిన ఓనర్ల పరిస్థితి దయనీయంగా మారింది. గతంలో రోజుకి నాలుగు,ఐదు ట్రిప్పులు లోడింగ్ ఉండేది కానీ ప్రస్తుతం బొగ్గు రవాణా తగ్గిపోవడంతో రోజుకు ఒక ట్రిప్ మాత్రమే పడుతుందని లారీ ఓనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక ట్రిప్పుతో ఈఎంఐ లు కూడా కట్టలేని పరిస్థితి ఉన్నదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**లోడింగ్ సరిగ్గా లేక ఈఎంఐ కట్టలేక పోతున్నాము ...**

నేలవెల్లి నరసింహారావు టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆయన మాట్లాడుతూ కెఓసి లో బొగ్గు లోడింగ్ సరిగ్గా లేకపోవడంతో రోజుకు ఒక ట్రిప్పు మాత్రమే పడుతుంది. దీంతో నెలవారీగా ఈఎంఐ లు చెల్లించడం చాలా కష్టంగా మారింది.ప్రాజెక్ట్ అధికారి దృష్టికి పలుమార్లు సమస్యను తీసుకు వెళ్లినప్పటికీ ఆయన నుంచి ఎలాంటి స్పందన లేదు.



# వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

- పునఃప్రతిష్టకు పూనుకోవడం అభినందనీయం
- రహదారి సౌకర్యానికి హామీ





**పాల్వంచ : ఫిబ్రవరి 23 ,ప్రజా జ్యోతి** పాల్వంచలోని గుడిపాడు వెంకటేశ్వర స్వామి ఆలయ భక్తులు, ప్రజల సౌకర్యార్థం రహదారి సౌకర్యాన్ని కల్పించనున్నట్లు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్, నిర్మాణ దాత నల్ల సురేష్ రెడ్డి తో కలిసి సందర్శించిన ఆయన పరిసరాలను పరిశీలించారు. కాకతీయుల కాలం నాటి ఈ దేవాలయానికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు ఎన్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.2 కోట్లతో జరిగిన ఆలయ పునఃప్రతిష్ట పనులపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ క్రీ.శ 1219 – 1313 మధ్య కాలంలో కాకతీయ రాజు ప్రతీతరుద్రినిచే ఈ ఆలయం నిర్మించబటినట్లు చరిత్ర చెబుతోందని, ఎంతో వైభగంగా కొంతకాలం శోభిల్లిందని, తర్వాత కాలంలో శిథిలావస్తకు చేరిందన్నారు. 2011 సం.లో పాల్వంచలో తహశిల్దార్ విధులు నిర్వహించిన మస్తాన్ రావు శిథిలమైన ఆలయాన్ని చూసిన ఆ పరిసరాలను వెంటనే శుభ్రం చేయించారని, అప్పటి నుండి గ్రామ ప్రజలు, అర్చకులు తోలేటే నగేష్ శర్మ చే దూపదీప నైవేద్యాలు ఆలయంలో నిత్యం జరుగుతున్నాయని చెప్పారు. అతి పురాతనమైన కాకతీయ కాలంలో నిర్మించిన వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శ్యామల గోపాలం ఎడ్యుకేషనల్ ఫౌండేషనల్ చైర్మన్ ఎన్ సురేష్ రెడ్డి దేవాలయ పునఃనిర్మాణానికి ముందుకొచ్చినట్లు చెప్పారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ సహకారంతో రూ.2 కోట్ల నిధులతో దేవాలయం పునః ప్రతిష్ట మహోత్సవాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇందులో భాగంగా ఈనెల 21 నుండి 26 వరకు విగ్రహ పునఃప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంతో చారిత్రాత్మక విశిష్టత కలిగిన ఈ ఆలయం తెలంగాణలోనే శోభిల్లే అవకాశం ఉందని ఆయన చెప్పారు. దీనిని మరింత వైభవంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని, ఇక్కడి వచ్చే భక్తులు, ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకంగా రోడ్డు నిర్మాణంతో పాటు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయనున్నట్లు ఎంఎల్ఎ చెప్పారు. ముందుగా కూనం నేని సాబీర్ పాష తదితరులకు ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికిన అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు అడుమిల్లి సాయిబాబా, వీశంశెట్టి విశ్వేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లుతో పాటు ఈఓ ఎన్ రజనీ కుమారి నాయకులు గౌతమి కృష్ణ, వాడే లక్ష్మీ, శనగారపు శ్రీనివాస్, వల్లపు యాకయ్య, ఆరెం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణా తరగతులు ప్రారంభం

- ట్రైనింగ్ అధికారి యం. డి జాకీర్ హుస్సేన్



**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 23 – ప్రజాజ్యోతి:** సంస్థలో పనిచేస్తున్న 37 మంది సెక్యూరిటీ సిబ్బందికి వారం రోజులపాటు జరుగు 39వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ & ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులను ఏరియా సెక్యూరిటీ అధికారి / ట్రైనింగ్ అధికారి యం. డి జాకీర్ హుస్సేన్ కొత్తగూడెం కార్పొరేట్ లో ఉన్న యస్&పి.సి. ట్రైనింగ్ సెంటర్లో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్&పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై బోధించడం జరుగుతుందని, అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, మరియు భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నుండి ఫ్యాకల్టీని తీసుకోవడం జరుగుతుందని, మనకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళే లోపు వారి ప్రాణాలను కాపాడవచ్చునని, మరియు మనం పని చేయు ప్రదేశాలలో అగ్ని ప్రమాదం సంభవించినపుడు వాటిని నివారించి సింగరేణి ఆస్తులను పరిరక్షించాలని, మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని తెలిపారు. డి. నారాయణ రెడ్డి, ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ వందనసమర్పణ గావించారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ' ఘనంగా హ్యాపీ క్లబ్' వేడుకలు





**పాల్వంచ ,ఫిబ్రవరి 23,ప్రజా జ్యోతి:** పాల్వంచ పట్టణంలోని స్థానికఒడ్డుగూడెంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో 'హ్యాపీ క్లబ్' కార్యక్రమాన్ని పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకల్లో విద్యార్థులు తమ ఆట పాటలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ర్యాంప్ వాక్'తో అలరించారు ఈ సందర్భంగా.ప్రధానోపాధ్యాయురాలు మిర్యాల రాణి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెరుగుతాయని , చదువుపై ఏకాగ్రత కలుగుతుందని అన్నారు, అనంతరంఏ.జీ.ఎం జయప్రకాష్ , జోనల్ మాధవిలు మాట్లాడుతూ, విద్యార్థిని, విద్యార్థులు సంతోషంగా ఉన్నప్పుడే మెరుగైన ప్రతిభను కనబరుస్తారని, వారిలోని భయాన్ని పోగొట్టేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్‌ఛార్జ్ మహమ్మద్ సిరాజ్ బేగం, పి.పి.టి ఇన్‌ఛార్జ్ బండారు శిరీష , ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- రైతు భరోసా విడుదల చేయాలి
- ధాన్యం బోనస్ రైతుల ఖాతాలో జమ చేయాలి
- రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం

**పాల్వంచ,ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక చర్యలను విడనాడి రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. పాల్వంచ సిపిఐ కార్యాలయం చంద్ర రాజేశ్వరరావు భవనంలో రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రా నరేంద్ర కుమార్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు, ఈ సందర్భంగా ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ జిల్లా, మండలాలలో రైతు సంఘం బలోపేతానికి ప్రతి నాయకులు కృషి చేయాలన్నారు. ఈ మేరకు జిల్లా మండల కమిటీలు ఏర్పాటు చేసి రైతు, ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలని సూచించారు.. రైతు ప్రభుత్వం అంటూ చెప్పుకునే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు రైతు భరోసాను రైతులకు అందించలేదని మండిపడ్డారు. దీంతో రైతులు పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రైతు భరోసాను అందజేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. సీసీఐ ద్వారా పత్తి కొనుగోలను మార్చి చివరి వరకు పొడిగించాలని అన్నారు. సన్నధాన్యానికి ప్రభుత్వం ఇస్తున్న బోనస్ ను చెల్లించాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తూ రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ.. కార్పొరేట్ శక్తులకు వంత పాడుతూ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని నీరు గారుచేందుకు అనేక కుట్రలకు పందుతున్నారని , దీనిలో భాగంగా పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి జి రామ్ జి పేరుతో పథకాన్ని అమలు చేస్తున్నది అన్నారు. ఉపాధి హామీ పథకానికి 80 శాతం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం నిధులను కేటాయించేదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 80 నుండి 60 శాతానికి తగ్గించి రాష్ట్ర ప్రభుత్వంపై పెనుబారం మోపుతోందని అన్నారు. గతంలో మాదిరిగానే కేంద్ర ప్రభుత్వం 80 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఆన్లైన్ ద్వారా కాకుండా నేరుగా సరిపడా యూరియా సరఫరా చేయాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణ బాధ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులుసర్ రెడ్డి పుల్లారెడ్డి, రాష్ట్ర కమిటీ కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మీసంశెట్టి పూర్ణచందర్రావు జిల్లా సహాయ కార్యదర్శి న రాటి రమేష్, వాడి లక్ష్మి, రాష్ట్ర సమితి సభ్యులు వైఎస్ గిరి, తదితరులు పాల్గొన్నారు.






# ప్రకృతిని తెలుసుకొని... పరిరక్షణకు ముందడుగు వేసిన విద్యార్థులు







**పాల్వంచ ,ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల, పాల్వంచ ఇకో క్లబ్ ఆధ్వర్యంలో, తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ పర్యావరణ విద్యా కార్యక్రమం సహకారంతో కిన్నెరసాని ప్రకృతి శిబిరం, ఫీల్డ్ ట్రిప్ నో సోమవారం ఘనంగా నిర్వహించారు , ఈ కార్యక్రమం అంబేద్కర్ సెమినార్ హాల్ నుండి ప్రారంభమైన అనంతరం విద్యార్థులు పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని వన్యప్రాణుల అభయారణ్యం వరకు ప్రకృతి సందర్శనకు వెళ్లారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుండి వచ్చిన టీఎన్‌జీసీ రిసోర్స్ పర్సన్ ఎ. శారద ముఖ్య అతిథిగా హాజరైన ఆమె విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్యం, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం గురించి వివరంగా అవగాహన కల్పించారు. “ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా ప్రకృతిని కాపాడవచ్చు” అని ఆమె పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, ప్రకృతి శిబిరాలు విద్యార్థుల్లో బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఇకో క్లబ్ కన్వీనర్ డి. రమేష్ (వృక్షశాస్త్ర విభాగం సహాయ ఆచార్యులు ) కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. కళాశాలకు చెందిన పది డిపార్ట్మెంట్లు , 75 మంది విద్యార్థులు ఈ ప్రకృతి శిబిరంలో పాల్గొన్నారు. అటవీ శాఖ బీట్ ఆఫీసర్ బి. నాగేశ్ అడవుల సంరక్షణపై ఒక విజయ గాథను వివరించారు. అడవులను ప్లాస్టిక్ రహితంగా ఉంచేందుకు చేపట్టిన చర్యలు, స్థానిక ప్రజల సహకారం గురించి ఆయన వివరించారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ టీ అరుణకుమారి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు, డాక్టర్ కొండలరావు పొట్లపువ్వ శ్రీనివాసరావు, కోటగిరి రాంబాబు, డాక్టర్ ఎన్ శ్రీదేవి, హారిక ,బి రమేష్, ధర్మారావు, రాజ్ కుమార్, పవన్ , శ్రీను భాను, ప్రవీణ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ చట్టంపై శిక్షణ

- అన్నపురెడ్డిపల్లిలో ఐదు రోజుల అవగాహన కార్యక్రమం ప్రారంభం



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 23, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల రైతు వేదిక వద్ద నూతనంగా ఎన్నికైన అన్నపురెడ్డిపల్లి మండలంలో గల పది పంచాయతీల వార్డు సభ్యులందరికీ పంచాయతీరాజ్ చట్టంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో మహాలక్ష్మి ఆధ్వర్యంలో, ఎంపీఓ షేక్ సబ్నా అధ్యక్షతన ఈ అవగాహన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమం మొత్తం ఐదు రోజుల పాటు కొనసాగనుండగా, సోమవారం మొదటి రోజు తరగతులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించారు. రోజుకు సుమారు ఆరు గంటల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వార్డు సభ్యులకు సమగ్ర అవగాహన కల్పించనున్నారు. పంచాయతీరాజ్ చట్టంలోని నిబంధనలు, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ప్రజా సమస్యల పరిష్కారంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు విస్తృతంగా వివరించారు. గ్రామ స్థాయిలో పారదర్శక పాలన అందించడంలో, ప్రజలతో సమన్వయం పాటించడంలో వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో సొంత ఖర్చుతో అజోల్ల తొట్టి ఏర్పాటు

- రైతులకు అవగాహనకై అజోల్ల తొట్టి ఏర్పాటు
- ఎంపీడీవో మల్లీశ్వరి



**టేకులపల్లి, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయం ప్రగాణంలో రైతులకు అవగాహన కొరకై ఎంపీడీవో బి.మల్లీశ్వరి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన అజోల్ల తొట్టి నిర్మాణంలో అజుల్లా విత్తనాలను చల్లడం జరిగింది. ఎంపీడీవో కుమారి బైరు మల్లేశ్వరి మాట్లాడుతూ అజుల్లా పెంపకం వలన రైతులకు చాలా లాభదాయకలిగి ఉంటుందని అజోల్లో ను పాడి పశువులకు కోళ్లకు, మేకలు, గొర్రెలకు దానగా ఉపయోగించవచ్చు అని తెలిపారు. ఈ తొట్టి నిర్మాణం కోసం ఉపాధి హామీ పథకంలో 18000 మంజూరు చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బైరు మల్లీశ్వరి, ఉపాధి హామీ ఏ పి వో శ్రీనివాస్, ఇసి తిరుపతయ్య, సాంకేతిక సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు ప్రశాంత్, మ హేష్ ఉమామ హేశ లు, రైతులు పాల్గొన్నారు.

# పాత పాల్వంచ ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం

- 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి
- భర్త కొత్వాలతోపాటు పాత పాల్వంచలో విస్తృతంగా పర్యటించిన విమలాదేవి



**పాల్వంచ, ఫిబ్రవరి 23, ప్రజా జ్యోతి** పాత పాల్వంచ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు – రోడ్లు, డ్రైన్లు, పారిశుద్యం, మంచి నీటి సరఫరా, స్ట్రీట్ లైటింగ్ వంటి వసతులు కల్పనకు కృషి చేస్తానని 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. తన భర్త రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో కలిసి పాత పాల్వంచలోని రజక బజార్, ముదిరాజ్ బజార్లలో విమలాదేవి విస్తృతంగా పర్యటించారు. శానిటేషన్, ఎలక్ట్రికల్, వాటర్ సప్లై, మిషన్ భగీరథ సిబ్బందితో పర్యటించి, ప్రజా సమస్యల పరిష్కారానికై సమాలోచనలు జరిపారు. ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ తానెప్పుడూ ప్రజాసమస్యల పరిష్కారానికై ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, వార్డ్ ఆఫీసర్ చందార్కార్, కాంగ్రెస్ నాయకులు వాసుమల్ల సుందర్ రావు, సయ్యద్ యాకుబ్, నిమ్మల మల్లిఖార్జున్, షేక్ ఖాజామియా, షేక్ కరీం, నిమ్మల వెంకట్రావు, పెంకి శ్రీను, ధర్మరాజుల రమేష్, వజీర్, ధర్మరాజుల సాయి బాబు, ముదిగొండ శ్రీను, ప్రభాకర్, ముదిగొండ నాగేశ్వరరావు, కుసుమ రాజుల సరవయ్య, కుసుమరాజుల కృష్ణ, బూసి శ్రీను, తిరుమలరావు, కిషోర్, యడ్ల ముత్యం, నిమ్మల గోపాలకృష్ణ, నిమ్మల పురుషోత్తమ్, సాంబశివరావు, ఉషా కిరణ్, నిమ్మల మోహన్, బొడ్డు రాములు, బొందిల బాలు, షేక్ యాకుబ్, బండారు తేజ, బొమ్మకంటి సంపత్, సాగర్ పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్ లో విద్యార్థుల ప్రతిభ



**పాల్వంచ, ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు కైవసం చేసుకున్నారు, ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి, జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఆనందకనిలో నిర్వహించిన ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా స్థాయిలో జరిగిన టాలెంట్ టెస్ట్ లో సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు .ఈ పోటీలో కే వరుణ్ సాయి 9వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జగన్నాధపురం ప్రథమ బహుమతిని సాధించారు. ఈ విద్యార్థికి కి ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయిని బి.దుర్గా శైలజ గైడ్ టీచరుగా వ్యవహరించారు. ద్వితీయ బహుమతి బి ధనుష్ ఉన్నత పాఠశాల ఆనందఖని, తృతీయ బహుమతి షేక్ నజీమా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భద్రాచలం సాధించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మ మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ ని అన్వయించుకుంటూ వారి జీవితంలో భాగంగా మార్చుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు , బహుమతులు కనీసం చేసుకున్న విద్యార్థులను ఆమె అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ సంపత్ కుమార్ , జిల్లా విద్యాశాఖ సమన్వయకర్తలు నాగరాజ్ శేఖర్ , సైదులు, సతీష్ ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు అమీరుద్దీన్ ,యశోద,అనురాధ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ కులస్థులు అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలవాలి






**ఇల్లందు, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి:** ముదిరాజ్ కులస్థులు అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలవాలని ముదిరాజ్ సంఘ పట్టణ అధ్యక్షుడు భోళ్ల సూర్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు లు అన్నారు. సోమవారం స్థానిక సత్యనారాయణపురంలో ముదిరాజ్ సంఘ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు, మాజీ సింగరేణి ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్థులు రాజకీయాల్లో మరింతగా రాణించాలన్నారు. ఇల్లందు మున్సిపాలిటీలో ముదిరాజ్ సంఘానికి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు, సుభాష్ నగర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, ఇరువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగికి సన్మానం చేయడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో ముదిరాజ్ కులస్థులు 40 నుంచి 60 లక్షలు, ఇల్లందు పట్టణంలో 8వేలకు పైగా ఉన్నారని తెలిపారు. ముదిరాజ్ కులస్థులకు సంఘం అండగా ఉంటుందని, ప్రతి కార్యక్రమంలో అందరిని కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. ముదిరాజ్ మహిళలు సైతం సంఘ బలోపేతానికి సహకరించాలని కోరారు. ముఖ్యంగా ముదిరాజ్ కులస్థులు ఐక్యతగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, వార్డు కౌన్సిలర్లు దండు సారయ్య, గందె పద్మ, సుభాష్ నగర్ పంచాయతీ ఉప సర్పంచ్ కొలిపాక కవిత, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు చిలుకపల్లి రమేష్, చిన్నబోయిన వెంకన్న, సింగరేణి రిటైర్డ్ కార్మికుడు గుళ్ళ పోషయ్య, నాయకులు ఎర్రసంగి వెంకన్న లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ మండల అధ్యక్షుడు పురుషోత్తం, ముదిరాజ్ సంఘ నాయకులు గందె సదానందం, బోళ్ల వెంకటసాగర్, పెండేల హరికృష్ణ, బండి రాజయ్య, గూళ్ళ మొగిలి, పికె శ్రీనివాస్, యలమందరావు, వెంకటనర్సయ్య, భోళ్ల గోపి, కళావతి, క్రాంతి, చింతిరాల వెంకన్న, ఎండ్రి ముత్తయ్య, దాసబోయిన వెంకన్న, ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ తొలగించాలి

- సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్
- గ్రామపంచాయతీ సెక్రటరీకి వినతి పత్రం అందజేత



**చర్ల , ఫిబ్రవరి 23: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చర్ల మండల పంచాయతీ పరిధిలోని రాజయ్య నగర్ ,సాయి నగర్, విజయ కాలనీ మధ్యలో గల డంపింగ్ యార్డ్ తొలగించాలని చర్ల మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం అందచేశారు . ఈ సందర్భగా సెక్రటరీ డంపింగ్ యార్డ్ గురించి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తున్నామని అన్నారు . సిపిఎం పార్టీ మండల కమిటీ కార్యదర్శి మచ్చ రామారావు మాట్లా డుతూ 2011 నుండి 2026 వచ్చినా కూడా డంపింగ్ యార్డ్ గురించి పెద్దగా పట్టించుకునే పరిస్థితి లేదు అని ఆవేదన వ్యక్తం చేసారు. డంపింగ్ యార్డ్ పక్కనే వైకుంఠధామానికి శవయాత్ర గా వెళ్లిన వాళ్ళు ఇక్కడ చుట్టు ప్రక్కలా ఉన్న ప్రజలు డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే తీవ్రమైన దుర్వాసనకు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారు అని ఇప్పటికైనా అక్కడ ప్రజల ఆరోగ్యం పరిస్థితిని అర్థం చేసుకుని డంపింగ్ యార్డ్ తొలగించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేస్తుంది అని లేనియెడల దశలవారీగా ఆందోళనలో ధర్నాలు చెయ్యడానికి సిద్ధంగా ఉందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అన్నారు .అందుకు గాను అక్కడ ఉన్నటు వంటి గ్రామస్తులు అందరూ సహకారం ఉందని కూడా అన్నారు . ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పొడుపు గంటి సమ్మక్క. బాలాజీ .బి నవీన్ . నక్క అమ్మాజీ. గడ్డం సరిత గడ్డం రమాదేవి ఓంఓరాం సౌందర్య. ఓంఓ రాం సౌజన్య కాండీలా పోశలు చినిగిరి రమణ.తదితరులు పాల్గొన్నారు .

# గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్ల ప్రతిపాదనలు అందజేయాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్



**పాల్వంచ, ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు తక్షణమే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, దేవాదాయ) శైలజ రామయ్యర్ ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గోదావరి నది తీర ప్రాంత జిల్లాల కలెక్టర్లు , సంబంధిత శాఖల అధికారులతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పుష్కరాల నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై పూర్తి స్థాయి ప్రణాళికతో నివేదికలు తయారు చేయాలని సూచించారు. పుష్కర స్నానానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పారిశుద్ధ్యం, శుద్ధి చేసిన త్రాగునీటి సరఫరా, తాత్కాలిక వైద్య శిబిరాల ఏర్పా టు, అంబులెన్స్ సదుపాయం, గజ ఈతగాళ్ల నియామకం, బలమైన పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, తాత్కాలిక మరుగుదొడ్లు, విద్యు త్ వెలుగుల ఏర్పాట్లు తదితర అన్ని మౌలిక సదుపాయాల కల్పనపై సమ గ్ర ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు.ముఖ్యంగా భద్రాచలం లో గోదావరి పుష్కరాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. భద్రాచలం గోదావరి తీరం వద్ద ఉన్న పుష్కర ఘాట్లను పరిశీలించి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ వీడి యో కాన్ఫరెన్స్ లో భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని మాట్లా డుతూ, జిల్లాలో గోదావరి పుష్కరాలు ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా నిర్వహించేందుకు అ న్ని శాఖ ల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భద్రాచలం గోదావరి తీరంలో పుష్కర స్నానానికి సమీప జిల్లాల నుంచే కా కుండా రాష్ట్రం ఇతర ప్రాంతాల నుం చి కూడా అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారని, అం దుకు అనుగుణంగా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో దామోదర్ రావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పంచాయతీ అధికారులు సంబంధిత శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

# ఆళ్ళపల్లి లో కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేయూత





**ఆళ్ళపల్లి. ఫిబ్రవరి23. ప్రజాజ్యోతి:** ఆళ్లపల్లి మండల రైతు వేదికలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని సంక్షేమ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి 24 మంది లబ్దిదారులకు ₹24,02,784 విలువైన చెక్కుల అందజేత.సీఎం సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్): 6 గురు లబ్ధిదారులకు ₹1,71,000 ఆర్థిక సాయం. "పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తాము అన్నారు. ఈ కార్యక్రమం ఎంఆర్వో జగదీశ్వర వరప్రసాద్, ఎంపీడీవో డి. శ్రీనివాస్,ఏఈ శ్రావణ్, డాక్టర్ సంఘమిత్ర. స్థానిక ఎస్ఐ సోమేశ్వర్. పాయం రామ నరసయ్య, వాసం సుస్మిత, కల్తీ వెంకటేశ్వర్లు, సంధ్య కుమారి, ఏడుళ్ళ శ్రావణి, సుతారి రమాదేవి, ఊకే చిన్న పాపయ్య. అలాగే మాజీ ఎంపీపీ పడిగా సమ్మయ్య, వగలబోయిన సతీష్, సర్పంచులు ఉప సర్పంచులు.వార్డు సభ్యులు మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు ఊరటగా ముఖ్యమంత్రి సహాయనిధి

- 270 మందికి తక్షణ ఆర్థిక సహాయం కోరిన ఎమ్మెల్యే జారె




**దమ్మపేట, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి ):** అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ హైదరాబాద్ లోని తెలంగాణ సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) విభాగాన్ని సందర్శించారు. అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన అనారోగ్య బాధితులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బిల్లులను సంబంధిత అధికారులకు సమర్పించారు.మొత్తం 270 మంది రోగులకు సంబంధించిన వైద్య ఖర్చుల వివరాలను అందజేసి, అర్హులైన వారికి త్వరితగతిన ఆర్థిక సహాయం మంజూరు చేయాలని అధికారులను కోరారు. తీవ్రమైన అనారోగ్య సమస్యల కారణంగా పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా కష్టాలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉపశమనం కల్పించడం అత్యవసరమని పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ఖరీదైన శస్త్రచికిత్సలు కూడా ఎల్వోసి (లెటర్ ఆఫ్ క్రెడిట్ ) విధానం ద్వారా ఉచితంగా అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం త్వరగా అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

# మాజీ సొసైటీ చైర్మన్ రాఘవరావు ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి ):** బంజారాహిల్స్ లోని ఏసియన్ అరోరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దమ్మపేట మాజీ సహకార సంఘం చైర్మన్ యెల్లిన రాఘవ రావును సోమవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరామర్శించారు.అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చేరిన రాఘవరావు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి అందిస్తున్న చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. అత్యుత్తమ వైద్య సేవలు నిరంతరంగా అందేలా కృషి చేయాలని వైద్యులను కోరారు.రాఘవరావు త్వరగా సంపూర్ణ ఆరోగ్యం పొందాలని, కోలుకున్న అనంతరం మళ్లీ ప్రజల మధ్యకు వచ్చి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.



# జాగ్రత్తగా వాహనాలు నడపండి : డీఎస్పీ వెంకన్న



**గుండాల . ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి:** వాహనాలను జాగ్రత్తగా నడిపి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు అన్నారు సోమవారం గుండాల మండల కేంద్రంలోని ఏపీ ఆర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని ట్రిపుల్ డ్రైవింగ్ చేయకూడదని వాహనాలు నడిపేటప్పుడు భయంతో జాగ్రత్తగా నడిపి తనతో పాటు ఇతరులను సురక్షితంగా గమనించుకోవాలన్నారు హెల్మెట్ కచ్చితంగా ధరించాలని తద్వారా తనతో పాటు కుటుంబాన్ని సురక్షితంగా ఇబ్బందులు లేకుండా ఉండేలా ఉంటారన్నారు తాగి వాహనాలు నడపడం సరికాదని తాగి నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిఐ తిరుపతి ఎస్సై సైదా రాహుల్. కాలేజీ ప్రిన్సిపల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు

- హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే కఠిన చర్యలు




**దమ్మపేట, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండలం,మందలపల్లి క్రాస్ రోడ్ వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, అశ్వరావుపేట పి నాగరాజు ఆధ్వర్యంలో దమ్మపేట పోలీస్ సిబ్బంది రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో తలకు కలిగే గాయాలను గణనీయంగా తగ్గించవచ్చని, ఇది ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల సహకారం కీలకమని పేర్కొన్నారు.అదేవిధంగా ట్రాఫిక్ నియమాలు ఉ ల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించనున్నట్లు తెలిపారు.మండల ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఐఈడీ పేలి ఎస్టీఎఫ్ జవాన్ కు గాయాలు





**చర్ల, ఫిబ్రవరి 23:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో సోమవారం దక్షిణ ప్రాంతంలో జరిగిన ఏరియా డామినేషన్ ఆపరేషన్ సందర్భంగా ప్రెజర్ ఐఈడీ పేలి ఒక స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్ టి ఎఫ్ ) సైనికుడు గాయపడ్డాడు. నివేదికల ప్రకారం, భద్రతా దళాల ఉమ్మడి బృందం సాధారణ ఏరియా డామినేషన్ డ్యూటీలో ఉండగా అటవీ ప్రాంతంలో అమర్చిన ప్రెజర్ ఐఈడీ పై అడుగు పెట్టగానే అకస్మాత్తుగా పేలింది. పేలుడులో ఒక ఎస్ టి ఎఫ్ సైనికుడు గాయపడ్డాడు. సంఘటన జరిగిన వెంటనే, ఇతర సైనికులు మొత్తం ప్రాంతాన్ని చుట్టుముట్టి శోధన ఆపరేషన్ను ముమ్మరం చేశారు. ప్రథమ చికిత్స అందించిన అనంతరం గాయపడిన సైనికుడిని మెరుగైన చికిత్స కోసం హెలికాప్టర్ లో ఆసుపత్రికి తరలించారు . భద్రతా దళాలు ఈ ప్రాంతంలో అదనపు నిఘా ఉంచి, ఇంటెన్సివ్ సెర్చ్ ఆపరేషన్ను కొనసాగిస్తున్నాయి అని భద్రతా దళాలకు హాని కలిగించే ఉద్దేశ్యంతో నక్సలైట్లు ఈ ఐ ఈ డి ని అమర్చారని అధికారులు అన్నారు .

## రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆళ్లపల్లి గ్రామంలో (ఎరీవ్ ఎలీవ్) కార్యక్రమాన్ని నిర్వహించారు




**ఆళ్ళపల్లి.ఫిబ్రవరి23.ప్రజాజ్యోతి:** ఆళ్ళపల్లి స్టేషన్ పరిధిలోసోమవారం ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవడమే లక్ష్యంగా పోలీసులు ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు.ముఖ్యమైన రోడ్డు భద్రతా నియమాలు ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు, వెనుక కూర్చున్న 4 ఏళ్ల పైబడిన వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. మద్యం సేవించి వాహనం నడపరాదు మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం ప్రాణాంతకం.బైక్‌పై ఇద్దరి కంటే ఎక్కువ మంది ప్రయాణించకూడదు (ట్రిపుల్ రైడింగ్ నిషేధం). దీనివల్ల వాహనంపై నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంది.ఓవర్‌టేకింగ్ వాహనాలను ఎప్పుడూ ప్రమాదం. గత ఏడాది జరిగిన ప్రమాదాలుకళ్ళకు కట్టినట్లు ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన విషాద సంఘటనలను ఉదాహరణగా చూపిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు:అనంతపురం(ఆర్ఎంపి) డాక్టర్ ఘటన: హెల్మెట్ లేకపోవడం, మద్యం సేవించి ఉండటంతో నియంత్రణ కోల్పోయి గుంతలో పడి మరణించారు. ఏడాది లోపు చిన్నారికి తండ్రి లేని లోటు మిగిలింది.పెద్ద వెంకటాపురం ఘటన కారు ప్రమాదంలో హెల్మెట్ లేకపోవడం వల్ల వ్యక్తి మరణించగా, ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు.మాణిక్యరం ఘటన వెనుక నుంచి వచ్చిన వాహనం ఢీకొట్టినప్పుడు హెల్మెట్ లేకపోవడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మీ ప్రాణం మీ కుటుంబానికి ఆధారం. హెల్మెట్ ధరించండి, ప్రతి వాహనం యొక్క భద్రత ప్రమాణాలను పాటించి మీ కుటుంబాన్ని రోడ్డున పడకుండా కాపాడుకోండి." అని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యం

- 6వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్





**ఇల్లందు, ఫిబ్రవరి 23, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ స్పష్టం చేశారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో విస్తృతంగా పర్యటించారు. వార్డులో నెల కొన్న సమస్యలను కౌన్సిలర్ రాధ కమల్ కోరి చైర్పర్సన్ దృష్టికి తీసుకువెళ్లారు. వార్డులోని ప్రతి గల్లీకి తిరుగుతూ అక్కడి సమస్యల గురించి కౌన్సిలర్ తో చర్చించారు. వార్డులలో శానిటేషన్, డ్రైనేజీ, వీధిలైట్లు, మంచినీటి సమస్య, పైప్ లైన్ లీకేజ్ వంటి సమస్యలు ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతులను వార్డు కౌన్సిలర్ రాధ కమల్ కోరి దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, నాయకులు కమల్ కుమార్ కోరి, ఎనగంటి చిన్న శ్రీను, అవుదుర్తి సాయి, కొండపల్లి సంపత్, దళిత రత్న మేకల శ్యామ్, శానిటరీ ముఖర్ధమ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల సమయంలో భయం వద్దు

- ఒత్తిడికి గురికాకుండా చదువాలి
- చదువుతోనే బంగారు భవిష్యత్
- టేకులపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన
- హాజరైన మణుగూరు కళాశాల ప్రిన్సిపాల్ సత్య ప్రకాష్, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రాంతీయ అధ్యక్షుడు సత్యనారాయణ





**టేకులపల్లి,ఫిబ్రవరి23, ప్రజాజ్యోతి:** పరీక్షల సమయంలో భయంతో కాకుండా ఏకాగ్రతతో చదివితే పరీక్షలను సులభంగా రాయవచ్చని మణుగూరు కళాశాల ప్రిన్సిపాల్ సత్య ప్రకాష్ విద్యార్థులకు సూచించారు.టేకులపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సోమవారం పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మణుగూరు ప్రిన్సిపాల్ సత్య ప్రకాష్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికావొద్దని, ఉపాధ్యాయులు బోధించిన ప్రతీ అంశాన్ని శ్రద్ధగా అర్థం చేసుకుని ప్రశాంతగా పరీక్షలు రాయాలన్నారు. పదో తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో విద్యార్థుల్లో భయాన్ని తొలగించడం కోసం,సమయపాలన, క్రమశిక్షణ, సరైన పునశ్చరణ విధానం లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రాంతీయ అధ్యక్షులు సాతులూరి సత్య నారాయణ విద్యార్థులకు మానసిక ధైర్యం పెంపొందించుకోవాలని,ఒత్తిడిని సానుకూల ఆలోచనలతో అధిగమించాలని సూచించారు.బోడ పుణ్య నాయక్ మాట్లాడుతూఅనవసరమైన ఆలోచనలు చేయకుండా ఏకాగ్రతతో ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలన్నారు. ఏదైనా సందేహం ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. భయంతో రాయడం వల్ల మార్కులు తక్కువగా వస్తాయని,భయం వీడి పరీక్షలు రాసి చూడు మంచి మార్కులు వస్తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి అధ్యక్షులు కె.వేణుగోపాల్, కార్యదర్శి తోటకూర సందీప్ కుమార్,లయన్స్ క్లబ్ సభ్యులు బొడ్డుపల్లి బ్రహ్మచారి,మణుగూరు లయన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం శివసన్నిధిలో ఆధ్యాత్మిక ఉత్సవం : ఏకాదశ రుద్రాభిషేకం

- వైభవంగా మహన్యాస పూర్వక పూజలు
- భక్తులకు అన్నదానం, దాతల సేవాభావానికి ప్రశంసలు







**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 23, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో సోమవారం సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అభిషేకాలు, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. హారతులు, తీర్థప్రసాద వినియోగం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది.అభిషేక కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శాంతియుతంగా, క్రమబద్ధంగా నిర్వహించిన అన్నదానంలో భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ అన్నదాన కార్యక్రమానికి అవసర నిమిత్తం జూలూరుపాడు మండలం బెండలపాడు గ్రామానికి చెందిన చిమట నరసింహారావు కుటుంబీకులు గ్రైండర్‌ను ఆలయానికి అందజేశారు. వారి సేవాభావాన్ని ఆలయ నిర్వాహకులు ప్రశంసించారు.ఆలయ మేనేజర్ పి.వి. రమణ దాత కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు మరియు ధర్మకర్తల మండలి సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చక్కగా నిర్వహించినట్లు తెలిపారు.